7వ పాఠం

మే 9-15

# ఒక బలమైన ప్రార్థన జీవితము కొరకు సహాయపడే మంచి అలవాట్లు

**సబ్బాతు మధ్యాహ్నము** **మే 9**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1రాజులు 19:1-18; మత్తయి 7:7; మత్తయి 6:5-15; దానియేలు 9:4-15; రోమా 8:26,27.**

**కంఠతవచనం : "జనులారా, యెల్లప్పుడు ఆయనయందు నమ్మికయుంచుడి. ఆయన సన్నిధిని మీ హృదయములు కుమ్మరించుడి దేవుడు మనకు ఆశ్రయము" (కీర్తన 62:8)**

**మీ ప్రార్థన జీవితము ఎంత బలముగాను మరియు ఎంత సౌకర్యముగాను ఉన్నది?**

మీరు ఎంత తరచుగా ప్రార్థిస్తూ ఉంటారు? మీ ప్రార్థనలకు దేవుడు జవాబు ఇవ్వాలని నిరీక్షించుచున్నారా? హృదయపూర్వకముగా మీరు ప్రార్థిస్తున్నారా? లేక అత్యవసర పరిస్థితులు ఎదురైనపుడు మాత్రమే ప్రార్థిస్తున్నారా? ఏదో ఒక విధానమును గూర్చి ఎల్లప్పుడు మీరు దేవునికి ప్రార్థిస్తున్నారా? లేక మీ ప్రార్థనలో విన్నపములతో పాటు దేవునిని కూడా మీరు స్తుతించుచున్నారా?

ఉదయమున మీరు ఆహారమును భుజించక పూర్వము ప్రార్థన చేసుకుంటారా? ఎంతో పని భారము కలిగి యున్న మీరు మధ్యాహ్న సమయములో ప్రార్థించుచున్నారా? ప్రతి వారం, వారం కలుసుకొని ప్రార్థనలో గడిపే గుంపులో మీరు సభ్యులుగా భాగమైయుండవచ్చు లేక దినమంతా మీరు ప్రార్థన చేసుకుంటూ మీ సమయాన్ని గడుపుతూ ఉండవచ్చును. మీరు ప్రార్థన చేసినప్పుడు దేవుడు మీకు తోడుగా ఉంటున్నాడని నమ్ముతున్నావా? ప్రార్థనలో మీరు దేవుని సన్నిధిలో గడుపుట వలన అది, మీ జీవితములో ప్రతి విషయమునందు ఎటువంటి మార్పు తెచ్చెను?

ప్రార్థన అనునది మనకును యేసుకును మధ్య ఎన్నటికిని మార్పు చెందని బంధుత్వమును కలుగజేయును. యేసు ద్రాక్షావల్లిని పోలియున్నాడు. మనము ద్రాక్షా తీగలను లేక కొమ్మలను పోలియున్నాము. మీ ఆధ్యాత్మిక జీవితము ఎదగాలని మీరు కోరుచున్నారా? అయితే మీరు సజీవమైన ద్రాక్షావల్లి నుండి జీవరసమును, ఆహారమును పొందవలెను. మనము ద్రాక్షావల్లి నుండి వేరు పడిన యెడల మనకు ఇక బలము ఉండదు"-ఎలెన్ జి వైట్, తొలి వ్రాతలు, పుట 73.

మనము చేసే ప్రార్థనకు దేవుని జవాబు అన్ని సమయాలలో ఉండకపోవచ్చు. అయితే దేవుడు తన సమయములో తగిన రీతిలో మన ప్రార్థనలన్నిటికి జవాబునిస్తాడు.

బైబిలులో పేర్కొనబడిన అనేకమంది ప్రార్థించిన వ్యక్తులను గూర్చి ఈ వారం మరికొన్ని ఉదాహరణలను అధ్యయనం చేయబోవుచున్నాము. వారి ప్రార్థన జీవితాల ద్వారా కలిగిన కొన్ని ప్రయోజనకరమైన అలవాట్లను గూర్చి పరిశీలించబోవుచున్నాము. మన ప్రార్థనా జీవితాలు బలముగా ఎదుగుటకు మనకు ఈ అనుదిన అలవాట్లు ఎట్లు తోడ్పడును?

–మే16, సబ్బాతు దినమున ఈ వారమునకు సిద్ధము చేసిన సబ్బాతు బడి పాఠములను చదువుటకు సిద్ధపడుడి.

## ఆదివారం మే 10

## ఏలియా ప్రాణాపాయకరమైన సమయములలో ప్రార్థించెను (1రాజులు 19:1-18)

ఏలియా, దుర్మార్గమైన రాజు పాలించిన కాలములో జీవించెను. ఆ సమయంలో ఇశ్రాయేలీయుల రాజుగా ఆహాబు పరిపాలన చేయుచున్నాడు. అతనికి ముందు జీవించిన ఇశ్రాయేలు రాజులందరికంటె ఎక్కువ చెడు కార్యాలు అతని పరిపాలనలో చేయుట వలన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము వచ్చెను. (1రాజులు 16:33) బయలు దేవత నాయకులను కర్మెలు పర్వతము మీదకు రమ్మని ఏలియా వారికి సవాలు చేసెను (1రాజులు 18 చదువుడి) నిజముగానే దేవుడు ప్రార్థనలకు జవాబునిస్తాడని ఆహాబు మరియు అతని రాజ్యము చూచెను.

**1రాజులు 19:1-18లో పేర్కొనబడిన ఏలియా యొక్క ప్రార్థనను చదువుడి. ఏలియా ఎందు నిమిత్తమై విచారముగా ఉండెను? అతనికి దేవుడేమి చేసెను? కర్మెలులో సంభవించిన దానికి, దేవుని జవాబుకు మధ్య ఉన్న తేడా ఏమిటి?**

ఏలియా చేసిన ప్రార్థనకు దేవుడు జవాబిచ్చెను. అయితే చాలా త్వరితముగానే ఏలియా యొక్క తలంపులు, భావములు మార్పు చెందుచుండెను. మరణమును గూర్చిన భయము వలన ఏలియా దేవుని మీద అతనికున్న నమ్మకము పోయేటట్లు ఆయన అనుమతించెను. ఏలియా తీవ్రముగా అలసిపోయెను. ఏలియా ఎంతగానో నిరుత్సాహమునకు గురైనందున తన హృదయము విచారముతో నిండిపోయెను. ఏలియాకు అటువంటి స్థితి సంభవించినపుడు దేవుడేమి చేసెను? దేవుడు ఏలియా యొక్క అవసరములన్నింటిని తీర్చెను. మరొకసారి దేవుడు ఆహారమును మరియు నీటిని అనుగ్రహించెను. (1రాజులు 19:5,6) "అతడు లేచి భోజనము చేసి, ఆ భోజనపు బలము చేత నలుబది రాత్రింబగళ్ళు ప్రయాణము చేసి, దేవుని పర్వతమని పేరు పెట్టబడిన హోరేబుకు వచ్చి అచ్చట ఉన్న యొక గుహలో చేరి బస చేసెను" (1రాజులు 19:8). దేవుడు మోషేకు చేసినట్లుగా కాకుండా, వేరేవిధముగా ఏలియాకు ఆయన ప్రకటన ద్వారా చేసెను.

కొన్నిసార్లు మన జీవితాలలో చాలా శక్తివంతమైన రీతులలో దేవుడు మన ప్రార్థనలకు జవాబులను ఇస్తాడు. మనకు దేవుడిచ్చే జవాబులు మన విశ్వాసమును బలపర్చును. అటువంటి సమయాలలో దేవుడు మన హృదయములలోనికి బహు సమీపముగా వచ్చును.

ఇతర సమయాలలో మన విశ్వాసము బలహీనముగా ఉన్నట్లు భావించవచ్చును. బలమైన విశ్వాసముతో దేవునిని వెంబడించుట చాలా కష్టతరమైనదిగా భావించవచ్చు. అదే సమయంలో ఊహించిన రీతిలోనే దేవుడు ప్రార్థనలకు జవాబులివ్వాలని ఎదురుచూస్తుండవచ్చు. మన తలంపుంపులు, భావాలు దేవుని తలంపులు, ప్రణాళికల వంటి మంచిగాను, తెలివైనవిగాను ఉండవని గుర్తుంచుకొనాలి. (యెషయ 55:8,9) ప్రకృతిలో దేవుడు సృజించిన ఎన్నో రమ్యమైన ఆశ్చర్యకరమైన విషయాలను అర్ధము చేసుకోలేము. అందుచే దేవుడు చేసే ప్రతి కార్యము అర్ధము చేసుకొనలేకపోవడములో ఆశ్చర్యపడనవసరం లేదు.

**దేవుడు పరిశుద్ధుడు. మనలను ప్రేమించే తండ్రి మనకేమి అవసరమో ఆయనకు తెలుసు. ఆయనను నమ్మి నేర్చుకో. భవిష్యత్తులో ఎదురు కాబోయే కష్టకాలములో నమ్మకమును ఆయన మీద నిలుపుకొనునట్లు బలపర్చి సహాయము చేయమని నేడే ఆయనను వేడుకొనుము.**

సోమవారం — మే 11

**జవాబుల కొరకు కనిపెట్టుకొని యుండుట (మత్తయి 7:7)**

**నీవు ఏదైనా ఒక విషయమును గూర్చి దీర్ఘకాలము ప్రార్థించుచున్నను, దేవుడు నీ ప్రార్ధనను ఆలకించుటలేదు అని నీవెప్పుడైనా భావించావా? బైబిలు మనకు ఈవిధముగా బోధిస్తుంది "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును" (మత్తయి 7:7) మరియు "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా, మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననుదియే" (1యోహాను 5:14) ఈ వాగ్దానాలు నీకు ఏవిధముగా అర్ధమైనవి?**

హన్నాకు అవసరమైన ఒక విషయమును గూర్చి ప్రార్ధన చేయుచున్నది. (1సమూయేలు 1:10-17) దేవుడు హన్నా ప్రార్ధనను వినలేదు అని ముందుగా భావించవచ్చును. అయితే హన్నా విడువక ప్రార్ధన చేయుచున్నది. దేవుడు తగిన సమయమందు ఆమె ప్రార్ధనకు జవాబును అనుగ్రహించెను. చాలా సందర్భాలలో దేవుని యొద్ద నుండి వచ్చు జవాబు కొరకు మనము కనిపెట్టుకొని ఎదురుచూచుచుండగా అనేక సందర్భాలలో మన విశ్వాసము బలముగా ఎదుగుతుంది. అదే విధముగా దేవునిని ఎక్కువగా నమ్ముట నేర్చుకుంటాము.

"జనులారా, ఎల్లప్పుడు ఆయనయందు నమ్మిక యుంచుడి. ఆయన సన్నిధిని మీ హృదయములు కుమ్మరించుడి. దేవుడు మనకు ఆశ్రయము" (కీర్తన 62:8) మనము ప్రార్థించగానే జవాబు రావడాన్ని అప్పటికప్పుడు చూడలేకపోవచ్చును. అయితే అనుకూల సమయమందు దేవుడు మన ప్రార్ధనకు జవాబు ఇస్తాడని మనము బలముగా నమ్ముచున్నామా?

ఆశించినంత వేగముగా, నిరీక్షించుచున్న విధమగా కొన్నిసార్లు దేవుడు మన ప్రార్ధనలకు జవాబు ఇవ్వకపోవచ్చును. ఇట్టి ఆలోచనలతో ఉన్నపుడు బైబిలు మనకిచ్చే సలహా ఏమిటి?

–నీ సొంత ప్రణాళికను గూర్చి గాక దేవుని ప్రణాళిక ఏమైయున్నదో వెతుకు (మత్తయి 6:10; 1యోహాను 5:14,15)

– నీ ప్రార్ధనకు దేవుడు జవాబు ఇవ్వాలని కోరుకున్నపుడు, నీ కారణములు ఏమిటో ముందుగా నీవు ఆలోచించుకో (సామెతలు 16:2; యాకోబు 4:3).

– నీ జీవితములో ఏదైనా పాపమును పట్టుకొని జీవిస్తున్నావా? (కీర్తన 66:18; 1పేతురు 3:12; సామెతలు 15:29)

– దేవునిలో జీవిస్తూ ఆయన వాక్యమునకు విధేయులైయుండాలి (యోహాను 15:7)

– విశ్వాసముతో ప్రార్థించు (హెబ్రీ 11:6; యాకోబు 1:6; మార్కు 11:24; మత్తయి21:22).

– నీ ప్రార్ధనకు ఆయన జవాబు ఏరీతిగా వచ్చుచున్నదో చూపించమని దేవునిని అడుగుము (యాకోబు 4:6;1పేతురు 5:6).

– విడువక ప్రార్ధన చేయి (1థెస్సలో 5:17,18).

– ఇతర ప్రజలను క్షమించుము (మార్కు 11:25,26).

–నీకు ఏది ఉత్తమమో దేవునికి తెలుసు అని నమ్ముము. (రోమా 8:28; ఎఫెసి 3:20; యిర్మీయా 29:11–13) కొన్ని సందర్భాలలో పౌలుకు దేవుడిచ్చిన జవాబు వంటిది నీకు కూడా వర్తిస్తుంది. “నా కృప నీకు చాలును” (2కొరింథి 12:9)

దేవుని గూర్చి నీ చిత్ర పటము ఏమిటి? దేవుడు మనలను గూర్చి జాగ్రత్త వహించడు అని అనుకుంటే ఆయన మన ప్రార్ధన వినడని నమ్మవచ్చు. ఇట్టి సమయాలలో నీ యెడల దేవునికున్న ప్రేమను గూర్చి తెలుసుకొనుటకు బైబిలును పరిశోధించుడి. ఆయనను గూర్చి నీ చిత్ర పటము ఎక్కువ ప్రేమగా కనబడునట్లు ప్రార్థించు.

**మంగళవారం** **మే 12**

## మనము ఏవిధముగా ప్రార్థించాలో యేసు మనకు బోధించుచున్నాడు

**(మత్తయి 6:5-15)**

యేసు ఈ లోకములో జీవించిన కాలములో ప్రజలు పెద్ద పెద్ద మాటలు ఉపయోగించి దీర్ఘ ప్రార్ధనలు చేసేవారు. ఆనాటి ప్రజలు అటువంటి ప్రార్ధనలను గౌరవించే వారు. అయితే ఆ ప్రార్ధనలలో ఏవిధమైన మంచి లేదని యేసు చెప్పెను. (మత్తయి 6:5–8) అట్టి ప్రార్ధనలు చేసే వారిలో చిత్తశుద్ధి లేక ఆడంబరముగా మాట్లాడేవారని, అట్టి వారిని వేషధారులని అనగా పరిశుద్ధులుగా కనబడేటట్లు నటించేవారని యేసు పేర్కొనెను.

యేసును వెంబడించిన వారు ఆయన ప్రార్ధన చేయుట చూసారు (లూకా 5:16; లూకా 6:12; లూకా 9:18; లూకా 22:41; లూకా 24:30; మార్కు 1:35; మార్కు

6:46) యేసు చేసిన ప్రార్థనలు ఇతర మత నాయకులు చేసే ప్రార్థనలతో పోల్చినపుడు అవి చాలా వేరుగా ఉన్నట్లు యేసును వెంబడించిన వారు తెలుసుకున్నారు. అందుచేత ఆయనను వెంబడించిన శిష్యులు ఆయన యొద్దకు వచ్చి "ప్రభువా, మాకును ప్రార్థన చేయ నేర్పమని ఆయనను అడిగిరి" (లూకా11:1).

ఎవరి వాడుక భాషలో వారు ప్రార్థించవచ్చునని యేసు తన శిష్యులకు మనకు చూపించెను.

లూకా 11:2-4 మరియు మత్తయి 6:5-15 చదువుడి. యేసు మనకు నేర్పిన ప్రార్థనలో ఉన్న వివిధ భాగాలను గమనించుడి.

పరలోకమందున్న మా తండ్రీ : ప్రతి వారిని ప్రతి విషయమును సృష్టించిన తండ్రితో నీ వ్యక్తిగత బాంధవ్యమును గౌరవించుము.

– నీ నామము పరిశుద్ధ పరచబడును గాక అని మేము ప్రార్థించుచున్నాము.

దేవుడు పరిశుద్ధుడు అని మనము గ్రహించినపుడు వినయముతో గౌరవింతుము.

– నీ రాజ్యము వచ్చును గాక అని మేము ప్రార్థిస్తున్నాము : దేవుడు తిరిగి ఈ లోకములోనికి రావాలని కోరుచున్నాము. యేసు తిరిగి వచ్చు పర్యంతము మనలను పరిశుద్ధాత్మతో నింపమని ప్రార్థిస్తున్నాము.

**– పరలోకములో నీ చిత్తము నెరవేరునట్లు ఈ భూమి మీదను నీ చిత్తము నెరవేరును గాక అని ప్రార్థిస్తున్నాము.** దేవునికి మన జీవితాలను సమర్పించుకొనుచున్నాము. మాకు కావలసిన విషయము కొరకే మేము ప్రార్థించుకొనుట లేదు గాని మాకు ఏది మేలైనదో దేవునికి తెలుసని నమ్ముచున్నాము.

**మా అనుదిన ఆహారమును మాకు అనుగ్రహించుము :** మనము జీవించుటకు ఏమి అవసరమో, మన హృదయాలకు ఏమి అవసరమో (యేసు మరియు ఆయన సజీవ వాక్యమైన బైబిలు) అనుగ్రహించమని దేవునిని అడుగుచున్నాము.

–మేము చేసిన పాపములను క్షమించుము. అదే విధముగా మాయెడల తప్పిదములను చేసిన వారిని కూడా క్షమించునట్లు సహాయము చేయుము.

మా పాపములను ఒప్పుకొని మరలా పాపము చేయకుండా సహాయపడుము.

**– మేము శోధనలో పడకుండా కాపాడుము. దుష్టుని నుండి కాపాడుము.**

సాతాను నుండి మనలను కాపాడమని దేవునికి ప్రార్థించవలెను (కీర్తన 91)

**రాజ్యము శక్తి మహిమ నిరంతరము నీవైయుండును గాక దేవా ఆమెన్**

మనము ఏమైయున్నామో, ఏమి కలిగియున్నామో, మా సమస్తము నీకు చెందినవే. దేవా! సమస్త మహిమ ఘనత నీకే చెల్లును గాక (దినవృ 29:11)

**యేసు మనకు నేర్పినట్లు మనము నేడే దేవునికి ప్రార్థన చేయుదము.**

బుధవారం మే 13

## స్తుతించు, పాపములు ఒప్పుకో. క్షమించు, వేడుకొనుము మరియు వందనములు చెల్లించు (దానియేలు 9:14-19)

మన సొంత ప్రార్ధనలకు మాదిరిగా లేక అనుకరించుటకు మత్తయి 6:5-15లో పేర్కొనబడిన యేసు ప్రార్ధనను మనము ఉపయోగించుకొనవచ్చును. ఏకాంతముగా మనము దేవుని యొద్దకు వచ్చినపుడు ఈ ప్రార్ధనను మనము నకలుగా తీసుకొనవచ్చును. ఒక క్రైస్తవ సంఘముగా సమావేశమైనపుడు ఈ ప్రార్ధనను మాదిరిగా తీసుకొనవచ్చును. గుర్తుంచుకోండి. ప్రార్ధన అనగా స్నేహితుని వలె మానవుడు దేవునితో మాట్లాడుట అని అర్ధము. ఎక్కువ సందర్భములలో మన ప్రార్ధనలు మన అవసరతలతోను, మన కోరికలతోను నిండి ఉంటాయి. అయితే యేసు, ఇంకా అనేకమైన ఇతర విషయాలను గూర్చి ప్రార్ధించవలసి యుందని మనకు బోధించెను.

**దానియేలు 9:4-19లో పేర్కొనబడిన దానియేలు యొక్క ప్రార్ధనను చదువుడి. దానియేలు చేసిన ప్రార్ధనలో ఉన్న వివిధ రకాల భాగములు ఏమిటి?**

మీ వ్యక్తిగత ప్రార్ధనలో దానియేలు యొక్క ప్రార్ధనలో ఉన్న భాగములను ఏవిధముగా చేర్చగలవో ఆలోచించు.

**స్తోత్రము చేయుట :** దేవుడు ఎవరు? ఆయన ఏమైయున్నాడు అనే విషయముల బట్టి ఆయనను ఎంతగా ప్రేమించుచున్నామో తెలియజేయుటే స్తోత్రము చేయుట. అనగా కీర్తన 100 చదువుడి. ఈ చక్కని పద్యము దేవునికి స్తోత్రము చేసే ఒక కీర్తనయైయున్నది. దేవుని యొక్క ఆశ్చర్యకరమైన ప్రేమ మరియు ఆయనకు కలిగిన అనేక నామములను గూర్చి ఆలోచించుడి. ఆయన మన రక్షకుడు. ఉపకారి. స్వస్థపర్చువాడు. మంచి గొఱ్ఱెలకాపరి. మన బండయైయున్నందున ఆయనకు స్తుతులు చెల్లించుడి.

**పాపములు ఒప్పుకొనుము మరియు క్షమించు :** మనము దేవునితో సంభాషిస్తు ఆయనలో జీవిస్తూ ఉన్నపుడు ఏమి సంభవిస్తుంది? ఆయన నుండి మనలను ఏ విషయమైతే వేరు చేస్తుందో దానిని విడిచి పెట్టి వేయాలని కోరుకుంటాము. ఆయన ప్రేమతో మనలను నింపమని ఆయనను వేడుకుంటాము. ఇంకా ఎక్కువ మేలు కలుగునట్లు ఆయన మన హృదయములను మార్చుమని ప్రార్థిస్తాము. దేవుడు మన పాపాలను క్షమించాలని కోరుకున్నపుడు మనము ఇతరులను క్షమించుటకు సిద్ధముగా ఉండాలి. “మీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి. మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకరు ప్రార్ధన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనః పూర్వకమైనదై బహు బలము గలదై యుండును” (యాకోబు 5:16).

**అడుగుడి :** మీ కుటుంబములో, స్నేహితులతో, ఆరోగ్య సంబంధమైన, ఆర్థికపరమైన ఉద్యోగములో, విద్యాభ్యాసములో సమస్యలున్నవా? అవునైతే అవేమిటి? నీకు దేవుడు సహాయము చేయుటకు ఎక్కడ అవసరమున్నది? మీ సహాయము ఎవరికి అవసరము? దానిని మేలు కరముగా ఎట్లు ఇవ్వగలరు? వారి గూర్చి ప్రార్థించుడి. మిమ్ములను నడిపించమని దేవునిని వేడుకొనుడి.

**దేవునికి వందనములు చెప్పు :** ఫిలిప్పి 4:6 చదువు. నీవు పొందుకొనిన దీవెనల గూర్చి ఆలోచించు. అవి చిన్నవైనా, పెద్దవైనా దేవుడు ఎల్లపుడు దీవిస్తాడు. ఆ దీవెనలను ఎంత తరచుగా జ్ఞాపకము చేసుకొని వందనాలు సమర్పించు. ఆ విషయములో దేవునికి చేయవలసినంత చేయుట లేదు కదా! అది నిజము.

**నీకు అవసరమైన వాటి నిమిత్తము దేవుని స్తుతించి పాపములు ఒప్పుకొని దేవునిని అడుగుము. ఇప్పుడే ఈ విషయాలన్నిటిని ఎందుకు నీవు చేయవలెను?**

## గురువారం మే 14

## ప్రార్థన గురించి ఇతరమైన ప్రశ్నలు (రోమా 8:26,27)

దేవునికి సమస్తము తెలిసిన యెడల మనము ఆయనకు ప్రార్థించుట అవసరమా? ఈ ప్రశ్నకు జవాబును ఎలెన్ జి వైట్ ఈ విధముగా వ్రాసెను. "మనము ఏమైయున్నామో దేవునికి చెప్పనవసరము లేదు. దేవునిని మన హృదయములోనికి అంగీకరించుట కొరకు ప్రార్థన చేయాలి. ప్రార్థన దేవునిని మన యొద్దకు తీసుకొని రాదు. మనలను ఆయన యొద్దకు తీసుకొని వెళ్ళును" –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు. పుట 93. అవును మనకేమి కావలెనో, ఏమి అవసరమో దేవునికి తెలుసు. అందుచేత మనము ఎందుకు ప్రార్థించవలెను? సమస్తము దేవుని స్వాధీనములో ఉన్నవని ఒకసారి జ్ఞాపకము చేసుకొనుటకు ప్రార్థన మనలను ఆహ్వానించుచున్నది. మనము ప్రార్థించేటప్పుడు వంగి యేసు యొక్క పాదాలకు వందనాలు చేయుచున్నాము. మన సమస్యలను పరిష్కరించమని దేవునిని ఆహ్వానించినప్పుడు ఆయన వాటిని తీర్చగలడు. ప్రార్థించుటకు సరియైన మాటలు తెలియనప్పుడు పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయును (రోమా 8:26,27).

అన్ని విషయాలు మనకు సక్రమముగా జరుగుచున్నపుడు మనకు ప్రార్థించవలసిన అవసరమేమిటి? ఘోరమైన విషయాలలో ఒకటైన గర్వము మనలను దేవుని నుండి వేరు చేయగలదు. దేవుడు మనకు ఎంత ఎక్కువ అవసరమైయున్నాడో అనే విషయమును మనము తెలుసుకున్నట్లయితే అంత ఎక్కువగా మనము ఆయన చెంతకు చేరుదుము. పరిపూర్ణులైన దేవదూతలు దేవుని ప్రేమించి ఆరాధించుచున్నారు. అందుచేత పాపులమైన మనకు దేవుని యొక్క అవసరము దేవదూతలకున్న అవసరముకంటే తక్కువ అవసరము మనకున్నదని ఎందుకు భావించాలి? ఈ భావమును గూర్చి మత్తయి 5:6; యెషయా 44:3 ఏమి చెప్పుచున్నవి?

**విశ్వాసముతో ప్రార్థనకున్న సంబంధము ఏమిటి?**

ముందుగా హెబ్రీ 11:6 చదివి మార్కు 11:24లో దృష్టాంతముగా ఇవ్వబడిన దాని గూర్చి ఆలోచించుడి. "అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను" (మార్కు 11:24) దేవుడు మనకు వాగ్దానము చేసిన వాటి విషయమై ప్రార్థించాలనే విషయాన్ని గ్రహించునట్లు యేసు వివరించుచున్నాడు. ఏమి సంపాదించుకొనినను, దానిని దేవుని ఘనపరచుటకు ఉపయోగించవలెను. ప్రాముఖ్యమైన నియమాలను పాటించినపుడు దేవుడు చేసిన వాగ్దానాలను మన యెడల నెరవేర్చును. దేవుడు వాగ్దానము చేసిన దీవెలను నిదర్శనములను గూర్చి చూడనవసరము లేదు" –ఎలెన్ జి వైట్, విద్య, పుటలు 257,258.

**నేను ఎవరితోనునైనను కలిసి ప్రార్థించవలెనా?**

మొదటగా నీవు ఏకాంతముగా (నీవు మరియు దేవుడు మాత్రమే) పార్థించవలెను. దేవునితో సంభాషించేటప్పుడు నీ హృదయమును పరిశోధించుటకు సమయము తీసుకో. (మత్తయి 6:6) అపొ.కా. 12:12 కుటుంబము లేక చిన్న గుంపుతో మత్తయి 18:20 ఇద్దరు లేక ముగ్గురిలో తరువాత నీవు నీ సంఘ సభ్యులతో కలిసి ప్రార్థించాలి (యాకోబు 5:13–16).

**నేను ఏవిధముగా వినవలెను?**

ప్రార్థన అనగా దేవునితో మాట్లాడుట కంటె మించినది. దేవుడు మనతో మాట్లాడుటకు ఆయనను అనుమతించాలి. ఆ విధముగా సంభవించుటకు మంచి విధానమేమిటంటే ప్రార్థించుట, దేవునితో సమయము గడిపేటప్పుడు బైబిలు చదవాలి. జాగ్రత్త పాటించాలి. నీ మనస్సును ఖాళీ చేయకు. బైబిలును పరిశీలించు. బైబిలు వాక్యాలతో నీ మనస్సు నింపుకొనుము.

**పైన పేర్కొన్న విషయాలలో ఏ భాగము గూర్చి ఎక్కువగా మనసు పెట్టి నేర్చుకొనవలసి యున్నది?**

## శుక్రవారం మే 15

## అదనపు అధ్యయనం

"మన స్వార్థమును గురించి తక్కువ ఆలోచించవలెను. యేసును గురించి ఎక్కువ ఆలోచన, ఎక్కువ బోధించుట చేయవలెను. అప్పుడు మన హృదయములను ఆయన తలంపులతో నింపి, మనలో ఎక్కువగా ఆయన జీవించును. ఇప్పుడు మనము ఆయనను కలిగియున్న దానికంటే అప్పుడు ఎక్కువగా ఆయనను కలిగియుందుము" –ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుట 102.

నీ అనుమానములను గురించి నీ భయములను గురించి ఎక్కువగా మాట్లాడకు నీకున్న అన్ని సమస్యలను గురించి ఇబ్బందులను నీవే పరిష్కరించుకొనుటకు ప్రయత్నించకు. అవి ఏవిధముగా తీర్చబడతాయో నీకు కనిపించదు. నీకు విశ్వాసము కలిగే వరకు సమస్యలను

పరిష్కరించుటకు నీవు వేచియుండవద్దు. నీవు దేవుని యొద్దకు రావలెను. నీవు ఏ స్థితిలో ఉన్నావో ఆ స్థితిలోనే నీవు దేవుని యొద్దకు మొదటగా వెళ్ళుము. నీవు నిస్సహాయ స్థితిలో ఉన్నావు. నీకు దేవుడు అవసరము. నీ హృదయములో ఉన్న గర్వమునంతటిని ముందుగా ఖాళీ చేయుము. విశ్వాసముతోను, నమ్మకముతోను నీకు ఏమి అవసరమో, వాటి విషయమై దేవునికి విన్నవించుకో. దేవునికి సమస్తము తెలుసు. పరలోకములోను భూమి మీద ఉన్న ప్రతి విషయమును దేవుడు చూస్తున్నాడు. అన్ని విషయాలు ఆయన వశమున ఉన్నవి. దేవుడు మనకు సహాయము చేయగలడు. ఆయన మన ప్రార్థనలను వినుచున్నాడు. బైబిలు సత్యమును మన హృదయములలో వెలుగువలె ప్రకాశించునట్లు చేయును. – ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుటలు 96,97.

నీవు దేవునిని స్తుతించేటప్పుడు ఆయనకు సమీపముగా చేరగలవు. పరలోకమందున్న దూతలు దేవునిని సంగీతముతోను, పాటలతోను ఆరాధించుచున్నారు. మనము పొందుకొనిన దీవెనలకు దేవునికి వందనములు చెల్లించినపుడు దేవదూతలు ఆయనను ఆరాధించినట్లు మనము కూడా దేవునిని ఆరాధించినట్లవుతుంది. నిన్ను సృష్టించిన దేవుని యొద్దకు నీవు వచ్చినపుడు నీ హృదయము సంతోషించును గాక. దేవునికి వందనములు చెల్లించి పాటలు పాడుతూ దేవుని స్తుతించుడి (యెషయా 51:3)– ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు, పుట 104.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పైన ఉదాహరించిన విషయాలలో నీకు ఎక్కువగా నచ్చినది ఏమిటి? ఏ భాగములు నీ హృదయమును నిరీక్షణతో నింపును? నీవు మార్పు చెందాలని పైన ఉదాహరించిన విషయాలలో ఏ భాగము నీకు సూచించుచున్నది?
2. బైబిలులో పేర్కొనబడిన కొందరు ప్రార్థించినట్లు ఈ క్రింది వాక్యములు సూచించుచున్నవి. ఆ వాక్యములను చదువుడి. ఎజ్రా 10:1; 2రాజులు 13:4; యోనా 4:2,3; హబక్కుకు 3:1; 2రాజులు 19:4–19 యిర్మియా 32:16–25; నెహెమ్యా 1:4–11; 1రాజులు 8:22–54 వారి జీవితాల నుండి ఏమి నేర్చుకొనగలము?
3. ఏవిధముగా ప్రార్థన ఉపవాసముతో సంబంధము కలిగియున్నది? ఉపవాసము అనగా ఆహారమును భుజించకుండా కొంత సమయము మతపరమైన కారణాలతో గడుపుట.
4. నీ ప్రార్థన జీవితాన్ని జత చేయుటకు ఈ వారము సబ్బాతుబడి పాఠము ద్వారా ఏదైనా నూతన భావమును నేర్చుకొనియున్నావా? నీలో ఆ మార్పును చేసుకొనుటకు ఇపుడే నీవు దేవుని ఎందుకు అడగకూడదు?

❄✶❄